విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 294 | మంగళవారం 3 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 294 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 3 TUESDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

# చంద్రబాబు పర్యటన విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేలా ఉండాలి

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కోన శశిధర్



రాయల్ జర్నలిజం.బాపట్ల ,డిసెంబర్ 02 : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన కార్యక్రమం విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేలా ఉండాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి కోన శశిధర్ అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కోన శశిధర్, కమిషనర్ విజయరామ రాజు, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల సమావేశం నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే సమావేశా నికి ఏర్పాట్లను పరిశీలి ంచారు. పాఠశాలలో కలియ తిరిగారు. విద్యార్థులు, ఉపా ధ్యాయు లతోనూ మాట్లాడారు. విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యా యులు చర్చా కార్య క్రమంపై సమీ క్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజ రయ్యే విద్యా ర్థులు, విద్యార్థుల తల్లి దం డ్రులు, ఉ పాధ్యా యుల సమా వే శంలో ఎ లాంటి పొరపాట్లు జరగకు ండా అధికారులు చర్యలు తీసుకో వాలని ప్రిన్సిపల్ సెక్రటరి శశిధర్ అన్నారు. తల్లిదండ్రుల సమావే శానికి ఆహ్వాన పత్రికలను విద్యార్థులే సిద్ధం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సృజనా త్మకతతో విద్యార్థులు తయా రుచేసిన ఆహ్వాన పత్రికలను సచివా లయాల సిబ్బంది తల్లిదండ్రులకు అంద జేస్తారని చెప్పారు. విద్యార్థులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం జయప్రదం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లను ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆయన వివరించారు. పోలీస్ కవాతు మైదానంలో హెలిప్యాడ్ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్మకు హైకోర్టు బిగ్ రిలీఫ్-ప్రభుత్వానికి నోటీసులు..!




అమరావతి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ పై తీసిన వ్యూహం చిత్రం ప్రమోషన్ లో భాగంగా విపక్ష నేతలుగా ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పై అనుచిత పోస్టులు పెట్టిన విషయంలో టాలీవుడ్ దర్శకుడు రాంగోపాల్ వర్మకు ఇవాళ తాత్కా లిక ఊరట లభించింది. తనను అరెస్టు చేసేందుకు ఏపీ పోలీసులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఆయన దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు.. వచ్చే వారం వరకూ అరెస్టు కాకుండా ఉత్తర్వులు ఇచ్చింది.వర్మ సోషల్ మీడియా పోస్టులపై ప్రకాశం జిల్లా మద్దిపా డుతో పాటు ఇతర ప్రాం తాల్లో కేసులు నమోదైన నేపథ్యంలో ఆయన తనను అరెస్టు చేయ కుండా ఉత్తర్వులు కోరుతూ హైకో ర్టును ఆశ్రయించారు. అయితే హైకో ర్టు మాత్రం అరెస్టు చేయకు ండా ఉత్తర్వులు ఇవ్వలేమని, కావాలంటే ముందస్తు బెయిల్ పిటిషన్ వేసుకో వాలని సూచిం చింది. దీంతో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ వేయడంతో పాటు ఈ కేసులన్నీ కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా వేశారు.ఈ పిటిషన్లపై ఇవాళ హైకో ర్టులో విచారణ జరిగింది. ఇందులో ముం దస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ మాత్రం వచ్చే సోమవా రానికి వాయిదా పడింది. అప్పటివ రకు వర్మపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆర్జీవీ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈనెల 9లోగా కౌంటర్ దాఖలకు ప్రభుత్వా నికి సమయం ఇచ్చింది. ప్రభుత్వం దాఖ లు చేసే కౌంటర్ ఆధారంగా వచ్చే సోమవారం వర్మ అరెస్టుతో పాటు బెయిల్వ్యవహారంకూడా తేలనుంది.

# మహారాష్ట్రలో బిగ్ ట్విస్ట్-విపక్ష నేతగా షిండే ! బీజేపీ, ఎన్సీపీ భారీ ప్లాన్..?



న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమిని ఘన విజయం దిశగా నడిపించిన ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేకు భారీ ట్విస్ట్ ఇచ్చేందుకు మిత్రపక్షాలు బీజేపీ, ఎన్సీపీ సిద్ధమయ్యాయి. గతంలో ఆయన ప్రాతిని ధ్యం వహిస్తున్న శివసేనను చీల్చి ఆయన్ను ముఖ్యమంత్రి పీఠం ఎక్కించిన బీజేపీ.. ఇప్పుడు మహా రాష్ట్రలో తాజా ఫలితాల తర్వాత అతిపెద్ద పార్టీగా ఎన్నికవడంతో తానే పగ్గాలు తీసుకోవాలని నిర్ణ యించింది. దీంతో షిండేకు షాక్ తప్పలేదు.ఎలాగో తాను సీఎం కాకు ండా డిప్యూటీ సీఎం లేదా మరో పదవి తీసుకోక తప్పని పరిస్థితుల్లో ఏక్ నాథ్ షిండే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలు స్తోంది. తన స్థానంలో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని తేలిపోవడంతో షిండే అధి కారానికి దూరంగా ఉండాలని నిర్ణయిం చారని సమాచారం. దీంతో ఏక్ నాథ్ షిండేకు ప్రతిపక్ష నేతగా నియమి ంచేలా బీజేపీ, ఎన్సీపీలు ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది.ఎలాగో ఆయన డిప్యూటీ సీఎం పదవి తీసుకోవట్లేదు కాబట్టి విపక్ష మహావికాస్ అఘాడీ కంటే ఎక్కువ సీట్లు వచ్చిన శివసేన నేతగా షిండేకు విపక్ష నేత ఇచ్చి గౌరవించాలని మహాయుతి కూటమి భావిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారంలో మహాయుతి ఇద్దరు భాగస్వాములు, విపక్షంలో శివసేన ఉంటే ఇక విపక్షం అనేది లేకుండా పోతుందని వీరు అంచనా వేస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇప్పటికే ఆయన అనుచరులతో బీజేపీ, ఎన్సీపీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి పదవి తర్వాత ప్రతిపక్ష నాయకుడి పదవి రెండవ స్థానంలో ఉంటుందనే లాజిక్ ను వీరు తెరపైకి తెస్తున్నారు.



4వ పేజీలో

# జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలివ్వండి : సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : వైసిపి అధ్యక్షుడు వైఎ స్.జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని

# నిజాలు వెలికితీయాలి: షర్మిల




4వ పేజీలో

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొన్నిరో జుల కింద కాకినాడ పోర్టులో తని ఖీలు చేపట్టిన నేపథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో పీడీ ఎస్ బియ్యం విదేశా లకు తరలి ంచడం వెనుక పెద్ద మాఫియా ఉందని, ఇదో జాతీయస్థాయి కుం భకోణం అని పేర్కొన్నారు. అక్రమ బియ్యాన్ని పట్టుకు నేందుకు బోట్లు వేసుకుని సముద్రంలో హడావిడి చేయడం కాదు...

# స్టెల్లాను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలేశారు?: పేర్ని నాని



అమరావతి: కాకినాడ పోర్ట్ నుంచి పెద్ద ఎత్తున బియ్యం అక్రమ ంగా తరలిపో తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డ సంగతి తెలిసిందే. పవన్ కాకినాడ పర్యటన గురించి వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని స్పంది స్తూ... స్టెల్లా షిప్ ను తనిఖీ చేసిన పవన్ కల్యాణ్ కెన్ స్టార్ షిప్ ను ఎందుకు వదిలే శారని ప్రశ్నిం చారు. ప్రస్తుత ఆర్థికమ ంత్రి వియ్యం కుడు ఆ షిప్ లో బియ్య ం తరలిస్తున్నారనే సమాచారం ఉం దని చెప్పారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లే ందుకు అను మతించలేదని పవన్ చెపుతున్నారని... అక్కడే ఉన్న అధికా రులు కాకుండా ఇంకెవరు అను మతి ఇవ్వాలని ప్రశ్నిం చారు. కెన్ స్టార్ షిప్ లోకి వెళ్లవ ద్దని పవన్ కు చం ద్రబాబు చెప్పారా? అని అడిగారు. కాకినాడ పోర్ట్ యజమాని రాష్ట్ర ప్రభుత్వ మని... అయిన ప్పటికీ అర బిందో కంపెనీ ప్రస్తావన ఎందుకు తీస ుకొచ్చారని ప్రశ్నించారు. తన ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం సమా ధానాలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు.

# రెండు తెలుగు రాష్ట్రాల సీఎస్‌ల కీలక భేటీ

## సీఎంల భేటీలో చర్చకు వచ్చిన అంశాలపై మరింత లోతుగా చర్చ



అమరావతి: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యల పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇప్పటికే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చం ద్రబాబు, రేవంత్ రెడ్డిలు హైదరా బాద్‌లో ఒకసారి భేటీ అ య్యా రు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఎలా పరిష్కరిం చుకో వాలనే దానిపై వీరిద్దరూ ప్రాథమిక చర్చలు జరిపారు. తాజాగా ఈరోజు ఇరు రాష్ట్రాల సీఎస్ లు భేటీ అయ్యారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాల యంలో వీరి సమావేశం కొనసాగు తోంది. విభజన అంశాలపై ఏపీలో జరుగుతున్న తొలి భేటీ ఇదే కావడం గమ నార్హం. రెండు రాష్ట్రాల మధ్య పరిష్కారం కాకుండా ఉన్న సమ స్యలపై అధి కారుల కమిటీ చర్చిస్తోంది. 2024 జూలై 5న రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై మరింత లోతుగా వీరు చర్చిస్తున్నారు.

# ఆరు నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడకు పోయాయి?: బొత్స సత్యనారాయణ



అమరావతి: కూటమి ప్రభు త్వంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయిం దని... ఎన్నికల సమయ ంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయ లేదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందని చెప్పారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని... యూనిట్ కు రూ. 1.20 పెంచారని బొత్స అన్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై అప్పుల భారాన్ని పెంచుతు న్నారంటూ వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని... కూటమి ప్రభు త్వం గత 6 నెలల్లో చేసిన రూ. 70 వేల కోట్ల అప్పులు ఎక్కడికి పోయాయని అడిగారు. మీ సోకులకు వాడుకుం టున్నారా? అని ప్రశ్నించారు. పెన్షన్లు తప్ప ఒక పథకాన్ని కూడా కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పడిపోయి ందని బొత్స అన్నారు. గతంలో పథకాలు అందడం వల్ల మార్కెట్ మంచిగా ఉండేదని చెప్పారు. ఇప్పుడు వ్యాపారాలేమీ జరగడం లేదని అన్నారు. వాటాల కోసం ఎమ్మెల్యేలు తన్నుకు ంటు న్నారని... ఆ గొడవలకు చంద్రబాబు పంచాయితీ చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. బెల్ట్ షాపులకు కూడా వేలం వేస్తున్నారని... తమ సమీప గ్రామంలో బెల్టు షాపుకు రూ. 50 లక్షలకు వేలం వేశారని చెప్పారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నిషిద్ధ స్వప్నం

బాల్య వివాహాలు చాలా పాతకాలం నాటి మాట. నేటికీ కొనసాగుతున్న తాజా అనాచారం. ఆడది అవనిలో సగం.. ఆకాశంలో సగంఔ% అని నిరూపించుకుంటున్న ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదుఔ%కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిలబడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలుఔ%వివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతారని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పుగా మారతాయి. ఎదిగీ ఎదగని శరీరం, అవగాహనలేని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మారడం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. 'మాకు ఈడు లేదు ఇగురం లేదు ఓ ఎమ్మాలో/ ఇంతలోనే పెళ్లి అంటారా?.. మా ఎమ్మాలో/ సంసారమీద సత్తువ ఉందా?.. ఓ ఎమ్మాలో/ నా బాల్యమంత బందీ జేస్తారా?.. ఓ ఎమ్మాలో/ వద్దే వద్దమ్మ నాకు బాల్య వివాహం బడి ఈడులోనే బండెడంత బాధ్యత భారం' అంటారో కవి. బాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినాఔ% ఈ మూఢాచారం నేటికీ కొనసాగుతోంది.తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్యమైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. 'బాల్యంలో/ బొమ్మకు అమ్మనయ్యానని సంతోషించాను/ ఇప్పుడు/ అమ్మనూ నేనే, బొమ్మనూ నేనే' అంటారు కవయిత్రి అంజన. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలికలుఔ% చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మానసిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అంటారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి.18 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదండ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి. 'ఆడదే ఆధారం/ మన కథ ఆడనే ఆరంభం/ ఆడదే సంతోషం/ మనిషికి ఆడదే సంతాపం' అంటాడో సినీ కవి. మనిషి కథ ఆరంభమైన చోటనేఔ% అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. 'ఇతిహాసపు చీకటి కోణం/ అట్టడుగున పడి కాన్పించని/కథలన్నీ కావాలిప్పుడు/ దాచేస్తే దాగని సత్యం' అంటారు మహాకవి శ్రీశ్రీ. ఆడబిడ్డను బతకనిద్దాంఔ% ఎదగనిద్దాంఔ% చదవనిద్దాంఔ% ఎగరనిద్దాం.

# భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను యువత పాటించాలి

రాయల్ జర్నలిజంఅనపర్తి :భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను యువత పాటించి ఉన్నతంగా ఎదగాలని శాసనసభ్యులునల్లమిల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. అనపర్తి జీబీర్ నిర్మి సంస్థల సమావేశ మందిరంలో సోమవారం అనపర్తిశ్రీరామకృష్ణ సేవా సమితి ఆశ్చర్యంలో ఏర్పాట చేసిన" వ్యక్తిత్వ వికాస సరస్సు - 2024" కార్యక్రమంలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలత స్వామి వివేకానంద చిత్ర పటానికి పుష్పాలు సమర్పించి, జ్యోతినితెగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత తమ బాధ్యతలనుసక్రమంగా నిర్వర్తించి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. రాజమండ్రి రామకృష్ణ మఠం ప్రతినిధిస్వామి సేవ్యానందజీ మహరాజీ మాట్లాడుతూ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని జీవితంలో విజయాలుసాధించాలని ఆకాంక్షించారు. కడప రామకృష్ణ మఠం ప్రతినిధి స్వామి సన్నివాసానందజీ మహరాజ్మాట్లాడుతూ వివేకానందుని ప్రభావంతో ఎందరో మహనీయులుగా మారారన్నారు. మొదటిరోజు సదస్సుకుజీబీర్ డిగ్రీ, జూనియర్ కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. సమితి అధ్యక్షులుపడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు,సత్తి దేవానంద్ ఆడ్డి (చాబా), కొశ్వరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు), నల్లమిల్లి సుబ్బారెడ్డి, సమితి ఉపాధ్యక్షులు,సత్తి వెలికస రెడ్డి (బలిజమ్మ), తీతని సుందర రామారెడ్డి, కార్యదర్శులు తాజ్ చంద్ర శేఖర్ రెడ్డి, మల్లిడిశ్రీనివాసరెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్, సమతి సూర్యులు పాల్గొన్నారు.

# పెంగల్ తుఫాన్ తో ఇళ్లకే పరిమితమైన ప్రజలు

## నేలకు ఒరిగిన వరి పంటలు రైతు చేతికి దొరికేనా ?



రామసముద్రం.డిసెంబర్ 2 రాయల్ జర్నలిజం.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అన్నమయ్య జిల్లా చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లాలో గత మూడు రోజులుగా పెంగల్ తుఫాన్ కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో గత మూడు రోజులుగా పెంగల్ తుఫాన్ కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ వారి ఆదేశాలతో సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.రైతులు చేసిన పంటలు చేతికి చికితాయో చిక్కవోనని ఆందోళనలో రైతన్నలు వరి పంట దాదాపు చాలా వరకు వరి కోత దశలో ఉంది. అది పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.అలాగే రాగి, బంతిపూలు,కాలీఫ్లవర్, టమోటా పంటలు కూడా ఇబ్బందికరంగా ఉంది అని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడ చూసినా గ్రామాలలో ప్రజలు ఇళ్లలో నుంచి బయట రావడం లేదు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు చిన్నపిల్లలు గజగజ అని వణికిపోతున్నారు. మూగ జవాలకు మేత తెచ్చుకునే కూడా వీలు లేకుండా వర్షం పడుతూనే ఉంది. పాడి ఆవులు, మేకలు గొర్రెలు కు మేతకు ఇబ్బంది పడుతున్నాయి, అధికారుల సైతం అప్రమత్తంగా ఉండి ఎక్కడ ఏ ఇబ్బంది తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు. రామసముద్రం మండల కేంద్రంలో ప్రజల లేక వేలవెలబోతుంది. వ్యాపారాల సైతం వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గ్రామాలు మొత్తం నీ వర్షం కారణంగా రొచ్చు రొచ్చు గా మారిపోయాయి. ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని



తెలిపారు. విద్యుత్ వైర్లు ఎక్కడ ఏ డ్యామేజ్ అయిన వెంటనే సంబంధిత అధికారులకు తెలపాలని తెలిపారు. బోరు మోటార్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు పంటలు ఎక్కడ ఇబ్బంది అయినా వ్యవసాయ శాఖ అధికారులకుతెలపాలని తెలపారు. వర్షం తగ్గ ముఖం పట్టగానే డ్రైనేజీ క్లీనింగ్ వాటర్ ట్యాంక్ పరిశుభ్రతని తక్షణమే చేపడతామని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి వర్షం తగ్గాక దోమలు ఉత్పత్తి పెరిగే అవకాశం ఉన్నందువలన దోమతెరలు వాడాలని అలాగే ఈ వర్షం పడుతున్న అన్ని రోజులు గోరువెచ్చని వేడి నీళ్లు తాగాలని తెలిపారు.

# పెద్ద ఎత్తున మైనార్టీ కుటుంబాలు జనసేన పార్టీ లోకి చేరిక

## పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన నాయకులు వేణుగోపాల్ రెడ్డి



రామసముద్రం.డిసెంబర్ 2 రాయల్ జర్నలిజం.పుంగనూరు నియోజకవర్గం జనసేన నాయకులు డా. వేణుగోపాల్ రెడ్డి గారి సమక్షం లో సోమవారం చౌడేపల్లి మండలం దాదేపల్లి లో 60 మైనార్టీ కుటుంబాలు జనసేన పార్టీ లోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు చదళ్ల గ్రామం లో వేణుగోపాల్ రెడ్డి గారు ఎన్. వి. ఆర్ ట్రస్ట్ ద్వారా మాకు పలు రకాలుగా సేవలు అందించారని ఇపుడు జనసేన పార్టీ లోకి చేరడం తో పార్టీ లో లేనప్పుడె మాకు పలు రకాలుగా సేవలు అందించి ఆదుకోన్నారు అలాంటిది ఇపుడు జనసేన పార్టీ అధినేత ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పార్టీ లోకి చేరడం తో వారి పై నమ్మకం, అభిమానం తో దాదాపు మైనార్టీ లో అరవై కుటుంబాలు ఆయన సమక్షంలో జనసేన పార్టీ లోకి చేరారు. ఇక మీదట మా మైనారిటీ కుటుంబాలు అందరు ఆయన వెనకే ముందుకు నడుస్తా మన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి విరూపాక్ష,నరేంద్ర రెడ్డి,పగడాల రమణ,చిన్నరాయల్,నారయణ రెడ్డి ,నరేష్,చైతన్య,జావేద్, ఫరీద్ ఖాన్ జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నుంచి కుంటి గంగమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాప మహోత్సవం



రామసముద్రం.డిసెంబర్ 2 రాయల్ జర్నలిజం.మండలంలోని కాప్పల్లి పంచాయతీ కాప్పల్లి గ్రామం హరిజనవాడలో శ్రీ కుంటి గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకలు తెలిపారు. నేడు మంగళవారం ఉదయం 6 గంటలకి గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, గంగపూజ,కలిశారాధన, జలాధివాసం, దాన్యాధి వాసం,పుష్పాదివాసం,శ్రీ గణపతినవగ్రహ హెూమం,దుర్గా హెూమం, కళా హెూమం, మహా మంగళహారతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 6 గంటలకి గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట,అభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

- **రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
- **భూ సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్**
- **ఎప్పుడూ లేని విధంగా గత ప్రభుత్వంలోనే అధిక భూసమస్యలు**
- **రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లె, రాయల్ జర్నలిజం డిసెంబర్ 2:-గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై రాబోయే రెండు మూడు సంవత్సరాలలో శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గం లో రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల అన్యాయం అక్రమాల వల్ల పేద ప్రజలు ఎంతో నష్టపోయారని వారందరికీ త్వరలో న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్రాన్ని పట్టి పిలుస్తున్న సమస్య గత 5 సంవత్సరాలలో పాలకులు చేసిన దౌర్భాగ్యమైన పనులకు లక్షలాది మంది రైతులు భూములు కోల్పోయారన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లెలో జరిగిన సంఘటన ఇప్పటికీ మన కళ్ళ ముందు కనబడుతుందన్నారు.ఇందులో వేరాది ఎకరాల భూమి ఫ్రీ హెూల్డ్ చేసి తమ అనుచరులకు తమ కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యులకు కట్టబెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎవరైతే నిజమైన రైతులు నష్టపోయారో అలాంటి వారందరికీ న్యాయం చేసేందుకు రెవెన్యూ అంశాలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో అన్నదమ్ములకు సంబంధించిన భూములు మూడో వ్యక్తి పైన రాయించుకో వడం జరిగిందని అలాంటి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు.అప్పట్లో ప్రభుత్వ అధికారులను బెదిరించి ప్రభుత్వ భూమి, పోరంబోకు భూమి, పి ఓ టి భూమి ఏ ఇతర భూములను కూడా వదలకుండా గతంలో వారు ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన భూ సమస్యలపై ప్రజల గోడు వినలేకపోతున్నానన్నారు. భూములు కోల్పోయి కోర్టులకు వెళ్లనా న్యాయం జరగని వారికి ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రతిరోజు ప్రజల నుంచి విన్నపాల స్వీకరించడం జరుగుతుందని ఇందులో 90 శాతం రెవెన్యూ సమస్యలు వస్తున్నాయన్నారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి భూ సమస్యలు రాలేదని కేవలం గత ముఖ్యమంత్రి పాలనలోనే భూ సమస్యలు అధికంగా వచ్చాయన్నారు. ఇవన్నీ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పరిష్కరించి భూ బాధితులకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నరు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో పాటు మండల నాయకులు యనమల మదన్ మోహన్, షేక్ ఆరిఫ్, చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి, డాక్టర్ షఫీ నాయక్,మాజీ జెడ్పిటిసి రెడ్డియ్యయాదవ్, బాబుల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సిద్ధక వెంకట్రాంరెడ్డి, రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, డీలర్ అన్వర్, మండల నాయకులతో పాటు అన్ని గ్రామా నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు కష్టపడి చదివి, క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారు

## బాపట్ల జిల్లా కలెక్టర్ శ్రీ జె వెంకట మురళి





బాపట్ల ,డిసెంబర్ 02 (రాయల్ జర్నలిజర్) విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక బాపట్ల ఉన్నత పాఠశాలలో స్టూడెంట్స్ అసెంబ్లీకి కలెక్టర్ సోమవారం హాజరయ్యారు. అసెంబ్లీ కార్యక్రమంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగరవేశారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం ఆయన స్వీకరించారు. తదుపరి విద్యార్థులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు కష్టపడే చదివి, క్రమశిక్షణతో మెలిగినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని కలెక్టర్ తెలిపారు. మంచి పౌరులుగా ఎదిగే అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రతి మనిషికి బాల్యం బంగారం లాంటిదని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించే సమావేశం డిసెంబర్ 7వ తేదీన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగు తుందని విద్యార్థులకు తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని చెప్పారు. పాఠశాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ప్రవర్తన, నైతికత, నైపుణ్యాలను మెరుగులు దిద్దాలనే ఉన్నత లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకోవాలి, ఆడాలి, సంతోషంగా ఉండాలంటూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. మీ తల్లిదండ్రులు ముగ్గుల పోటీలు, టగ్గాఫ్ వార్ పోటీలలో పాల్గొనే బాధ్యత విద్యార్థులదేనన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఆర్డీవోలు, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల్ని త్వరితగతిన పరిష్కరించాలి

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

## పోలీస్"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో 65 ఫిర్యాదులు




ఒంగోలు,:,డిసెంబర్ 02 ( రాయల్ జర్నలిజం) సమాజంలో సామాన్య ప్రజలు, వివిధ రకాల కారణాలతో వచ్చే బాధితుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్స్ మరియు ఇతర విషయాలపై పిర్యాదులు అందాయి. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రజియా సుల్తానా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీలింగ్ భూములు పేదలకు పంచే విధంగా కృషి చేస్తా

సీతానగరం సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలివెల వీరబాబు మండలం లో ని కాటవరం గ్రామంలో ఎస్సీ పేటలో రెం డు వర్గాలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండలంలో ఉన్న సీలింగ్ భూములు అన్ని కులాల పేదలకి పంచి పెట్టాలని రెండు వర్గాల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తర్వాత సీతానగరం మండలంలో భారీ ఎత్తులో ర్యాలీ ర్యాలీ నిర్వహిస్తామని అందుకు అందరూ ఆ ర్యాలీలో పాల్గొవాలని తెలియజేశారు.

# క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసిన తర్వాతనే వినతుల పరిష్కారం చేయాలి

- సరియైన సమాధానాలు పంపితే రీ ఓపెన్ కేసులు ఉండవు :పిజిఆర్ఎస్ కు 116 వినతులు
- హై కోర్ట్, జిల్లా కోర్ట్ లలో ఫైల్ అయిన కేసులకు వెంటనే స్పందించాలి
- భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట వివరాలను వెంటనే సమర్పించాలి : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్




విజయనగరం: ప్రజా వినతుల పరిష్కార వేదికకు వచ్చే వినతులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన తర్వాతనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పిజిఆర్ఎస్ విశ్లేషణ నివేదిక అందిందన్నారు. వినతులకు తెలుగులోనే సమాధానాలు రాయాలని తెలిపారు. అధికారులకు, క్రింది స్థాయి సిబ్బందికి పిజిఆర్ఎస్ వినతుల ప్రాధాన్యత, ఎలా పరిష్కరించాలనే అంశాల పై శిక్షణ ఇవ్వవలసి ఉందని తెలిపారు. సోమవారం పిజిఆర్ఎస్ లో కలెక్టర్ ప్రజల నుండి వినతుల స్వీకరించారు. అంతకు ముందు అధికారులతో మాట్లాడుతూ, జిల్లా వినతుల ఆడిట్ టీం వినతుల పరిష్కారం పై సమీక్షిస్తుందని, జిల్లాకు చెందిన 95 శాతం వినతులను పరిశీలించి అర్జీ దారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కొంత మంది పరిశీలిస్తున్నాం, విచారణ చేస్తున్నాం , తనిఖీ చేస్తాం అనే రాతలు రాస్తున్నారన్నారు. వినతులను పరిష్కరించిన తర్వాతనే అర్జీదారునికి సమాధానం పంపాలని సూచించారు. ప్రతి రోజు లాగిన్ అయి వినతులను చూడాలన్నారు. ఇంకా చూడనివి సైట్ లో ఉండకూడదన్నారు. అలాగే, రీ ఓపెన్ కేసులు కూడా ఉండకూడదన్నారు. వచ్చే సోమవారం నాటికి ఏ శాఖ వద్ద చూడకుండా పెండింగ్ ఉన్నా, రీ ఓపెన్ కేసులు ఉన్నా చర్యలు తప్పవని తెలిపారు. సరియైన సమాధానం ఇస్తే రీ ఓపెన్ కేసులు కూడా ఉండవన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ కు 116 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ , జేసి సేతు మాధవన్, డి.ఆర్.ఓ ఇంచార్జ్ సుధారాణి, డిప్యూటీ కలెక్టర్ మురళీ కృష్ణ ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 116 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 76 , వినతులు అందాయి. విద్యుత్ శాఖకు 02 , పంచాయతి రాజ్ కు 12 , పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 08 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 05, విద్యా శాఖకు 07 అందగా, వైద్య శాఖకు 2 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

**హై కోర్ట్, జిల్లా కోర్ట్ లలో ఫైల్ అయిన కేసులకు వెంటనే స్పందించాలి:** హై కోర్ట్, జిల్లా కోర్ట్ లలో ఫైల్ అయిన కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, కంటెంప్ట్లు పడకుండా అవసరమగు కౌంటర్లను వేయడానికి జిల్లా స్థాయి లీగల్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. కోర్ట్ వెబ్సైటు లో ప్రతి రోజు తనిఖీ చేసి జిల్లాకు సంబంధించి రెవిన్యూ, ఇతర శాఖలకు చెందిన కేసులేమైనా నమోదైనవా, కోర్ట్ ఆర్డర్స్ పడ్డయా అనే విషయాలను తనిఖీ చేసి ప్రింట్ లు తీసి సంబంధిత శాఖలకు వెంటనే నోడల్ అధికారి పంపడం జరుగుతుందని తెలిపారు. అలాగే, సంబంధిత జి.పి కు 24 గంటల్లో ఇన్ స్ట్రక్షన్ ను పంపించి కాపీ ను కలెక్టర్ కు పంపాలని తెలిపారు. కోర్ట్ ఆర్డర్స్ పడితే సంబంధిత అధికారులతో వెంటనే కౌంటర్ ఫైల్ చేసేలా చూడాలని, కంటెంప్ట్ కు అవకాశం ఇవ్వకూడదన్నారు. కంటెంప్ట్ పడితే సంబంధిత అధికారిని సస్పెండ్ చేస్తామని తెలిపారు. ప్రతి శనివారం జిల్లా మొత్తం కేసుల వివరాలను తనకు సమర్పించాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్ లో హెచ్.ఓ.డిల తో కేసుల పై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. కోర్ట్ కేసుల పట్ల ప్రతి అధికారి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట వివరాలను వెంటనే సమర్పించాలి:** గత మూడు రోజులుగా జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంట వివరాలను రెండు రోజులో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కోతలు కోసి పొలాల్లో పణాలు గా ఉన్న పంట ఎంత ఉంది, నూర్చిన ధాన్యం ఏమైనా ఉన్నాయా, గ్రామ, మండల వ్యవసాయ అధికారులు, తహసిల్దార్లు పొలాలకు వెళ్లి పరిశీలించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. కోతలు కాకుండా ఉన్నా, కుప్పలు పెట్టి ఉన్నా ఎటువంటి నష్టం జరగదు కావునా వాటి వివరాలు అవసరం లేదని, నష్టం జరిగే వాటి వివరాలను మాత్రం ప్రతి గ్రామం నుండి రిపోర్ట్ చేయాలని తెలిపారు.

## పోలీస్ బ్యాండ్ పోటీల్లో..

# ప్రతిభ చాటిన ఏఆర్ కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్




ఒంగోలు,,డిసెంబర్ 02 ( రాయల్ జర్నలిజం) పోలీసులకు మరియు సమాజానికి మధ్య బంధాలను బలోపేతం చేయడంలో పోలీసు బ్యాండ్‌లకు ప్రాముఖ్యత ఉందన్నారు ఎస్పీ దామోదర్. నవంబర్ 16 నుండి 22 వరకు నాగాలాండ్ లోని దిమాపూర్‌లో జరిగిన 25వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని బగల్స్ విభాగంలో, బ్రాంజ్ మెడల్ సాధించిన బృందంలో ఒకరైన ఈవి. నరసింహులు (ఞూ౹ాజ%- 3929) ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు సంగీతం పట్ల ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయస్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని ప్రశంసించారు. సంగీత నైపుణ్యాలకు మెరుగు పర్చుకుంటూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు. పోలీసుల్లో ఐక్యత, క్రమశిక్షణ, అంకిత భావాన్ని పెంపొందించడంలో, పోలీసులకు మరియు సమాజానికి మధ్య బంధాలను బలోపేతం చేయడంలో పోలీసు బ్యాండ్ లకు ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. పోలీస్ దళాలకు ఆదేశాలు, సంకేతాలు ఇవ్వడానికి, సమన్వయం, యుక్తి చేయడానికి మరియు మార్చ్ సమయంలో లయను అందించడానికి డ్రమ్స్, బగుల్స్ మరియు ట్రంపెట్స్ వంటి వాయిద్యాలు ఎంతో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## బాలికపై అత్యాచారం కేసులో..

# మరణించే వరకు జైలు శిక్ష

ఒంగోలు,,డిసెంబర్ 02 ( రాయల్ జర్నలిజం)"పోక్సో" కోర్టు మరో సంచలన తీర్పును వెలువరించింది. మైనర్ల పై అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పులు ఓ గుణ పాఠం అంటూ ఎస్పి ఏఆర్ దామోదర్ వ్యాఖ్యానించారు. కేసు వివరాల్లోకి వెళితే,కంభం లోని ఓ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికతో అదే స్కూల్ లో మ్యాథ్స్ టీచర్ గా పని చేస్తున్న షేక్ మొహమ్మద్ అప్సర్ బాషా ( 32 ఏళ్లు) చనువుగా ఉంటూ ఫోన్లో చాటింగ్ చేస్తూ.. అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడని స్కూల్ ప్రిన్సిపాల్ కి కంప్లైంట్ ఇవ్వగా, అతన్ని స్కూల్ నుండి తొలగించినా.. మళ్ళీ కొంతకాలం తర్వాత అతను ఒంగోలులో చదువుకుంటున్న ఆ మైనర్ బాలికకు (15 ఏళ్లు) మాయ మాటలు చెప్పి తేదీ:06.08.2017న తనతో హైదరాబాదు మరియు నరసరావుపేట నగరాలకు తీసుకెళ్లి శారీరకంగా కలిసిన ఘటనలో, ఒంగోలు టూ టౌన్ పీఎస్ లో "పోక్సో" యాక్ట్ క్రింద కేసు నమోదు చేశారు. అప్పటి ఒంగోలు డిఎస్పీ లు సమగ్ర దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్ కు పంపి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. వసుంధర ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక "పోక్సో" మానిటరింగ్ టీం ద్వారా, సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడు పై పలు సెక్షన్ ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో సోమవారం ఒంగోలు లోని "పోక్సో" కోర్ట్ ఇంచార్జి జడ్జి టి.రాజా వెంకటాద్రి నిందితుడుకి మరణించేంత వరకు జైలు శిక్ష మరియు రూ.25,000 జరిమానా విధించారు. అదే విధంగా బాధితురాలకి రూ. 7 లక్షల పరిహారం అందేలా చూడాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ను కోర్టు ఆదేశించింది. సదరు కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి ఒంగోలు డిఎస్పీలు గుంటుపల్లి శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. వసుంధర, కోర్ట్ లైజన్ ఏ ఎస్ ఐ %జు.ఎ%. స్వామి, కానిస్టేబుల్ ఎం.యల్లమంద, ఒంగోలు టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ టి. శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ, లైంగిక వేధింపులు, అత్యాచారాలకు పాల్పడే వారికి ఈ తీర్పులు గుణ పాఠమన్నారు. మహిళలు/మైనర్ బాల బాలికలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారు ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలు లేకుండా కోర్ట్ లో పకడ్బందీగా ట్రయల్ మానిటరింగ్ చేస్తూ, నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత 20 రోజులు నుండి జిల్లా వ్యాప్తంగా పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థినులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసాల పట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు. వారు బంగారు భవిష్యత్తు వైపుకు నడిచేలా గైడెన్స్ ఇస్తున్నామని తెలిపారు.

# పిజిఆర్ఎస్‌లో 248 అర్జీలు స్వీకరణ...

ఏలూరు, ( రాయల్ జర్నలిజం), డిసెంబర్ 2 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు సంబంధించి అర్జీల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి , ప్రతీ అర్జీకి అర్ధవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు,డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి,కె.భాస్కర్,మున్సిపల్ కమీషనరు ఎ. భానుప్రతాప్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 248 అర్జీలు వచ్చనట్లు తెలిపారు.ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కా రంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుం దన్నారు.జిల్లా అధికారులు పిజిఆర్ఎస్ లో జిల్లాలోని అర్జీల పరిష్కారానికి సంబంధించి సొంత లాగిన్ ను ఓపెన్ చేసి ప్రతి అర్జీని పరిశీలించి అర్జీల పరిష్కారనికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత కనబరచాలని, అర్జీలు రీఓపెన్ లేకుండా అధికారులు శ్రద్దవహించాలని సూచించారు.

అందిన అర్జీలలో కొన్ని...: ద్వారకా తిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన లక్కబత్తుల వెంకటేశ్వరరావు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఏలూరు రాజేశ్వరి నగర్ చెందిన గుత్తికొండ వెంకటరామారావు అర్జీనిస్తూ డ్రయిన్ వాటర్, వర్షపు నీరు సరైన పారుదల లేక తమ కాలనీ లో దోమలు చేరుతున్నాయని ఈ సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండవల్లి మం డలం కానుకల్లు గ్రామానికి చెందిన పీ. మీనా కుమారి అర్జీనిస్తూ గ్రామంలో మంచినీటి భావి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నిడమర్రు మండలం చానమిల్లికి చెందిన సంకు నాగ రామాంజనేయులు తమ వ్యవసాయ భూమి పక్కన చేపల చెరువు తవ్వడం వల్ల తమ చేనుకు తీవ్ర నష్టం కలుగుతుందని ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సంక్షేమం కోసం సాయుధ దళాల పతాక నిధికి ఉదారంగా విరాళాలను ఇవ్వండి

## కార్ ఫ్లాగ్స్ ను, స్టిక్కర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, ( రాయల్ జర్నలిజం) డిసెంబర్ 2 :మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు, దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో అహర్నిశలు విధులను నిర్వర్తిస్తున్న సైనికులకు మరియు మాజీ సైనికుల సంక్షేమానికోసం సాయుధ దళాల పతాక నిధికి అన్ని వర్గాల ప్రజలు ఉదారంగా, విరివిగా విరాళాలు అందించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా సైనిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సాయిధ దళాల పతాక దినోత్సవంను పురస్కరించుకొని రూపొందించిన స్టిక్కర్లు, కార్ ఫ్లాగ్స్,కరపత్రాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి.ఎస్ ప్రసాదరావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రాధాన్యత, సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ అంశాలపై జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాదరావు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులకు వివరించి కరపత్రాలను అందించి, విరాళాల సేకరణకు జిల్లా అధికారుల సహకారాన్ని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సాయుధ దళాలలో పనిచేస్తున్న సైనికులకు సంఘీభావాన్ని ప్రకటించి మాజీ సైనికుల పునరావస కార్యక్రమంలో అమరులైన వీర జవాన్లకు, వితంతువులకు వారి కుటుంబ సభ్యులకు ఆదుకునే క్రమంలో ఉదారంగా ప్రజలు విరాళాలు అందించవలసిందిగా కోరారు. మన దేశ సాయుధ దళాలు యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను దృఢ సంకల్పము మరియు ఏకాగ్రతతో దేశసేవ చేస్తున్నారని, మాతృదేశం కొరకు అసువులు బాసిన వీర సైనికులు వారి వితంతువులు, కుటుంబ సభ్యులపై దేశ ప్రజల బాధ్యతను ఈ పతాక దినోత్సవం గుర్తు చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికులు మరియు యుద్ధ సమయంలో మరణించిన వారి వారసుల సంక్షేమం కొరకు జిల్లాలోని ఎన్.సి. సి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హుండీ ద్వారా ప్రజల నుండి విరాళాలను సేకరించి స్టిక్కర్లను, కార్ ఫ్లాగ్స్ ఆయా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పంపి వాటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయమును విరాళముగా స్వీకరించబడుతుందని తెలిపారు. విరాళాలను జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఎస్.బి.ఐ ఖాతా నెం. 62068 471992 ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్. SBIN 0012722 ద్వారా కూడా అందించవచ్చునని తెలిపారు.

# అన్నివర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఏలూరు, ( రాయల్ జర్నలిజం) డిసెంబర్ 2 : :అన్నివర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆహర్నిశలు శ్రమిస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. ఇదేక్రమంలో సోమవారం తమ సమస్యలకు పరిష్కారాలు కోరుతు పలువురు వినతులను అందించగా,, వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి,, నేనున్నానంటూ భరోసా కల్పించారు. అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పలు విభాగాల్లో ప్రతిభకనపరిచిన చిన్నారులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చునని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా సత్య వరప్రసాద్, బెల్లపుకొండ కిషోర్



తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అక్రమాస్తుల కేసుల పూర్తి వివరాలివ్వండి : సుప్రీం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ, ఈడీలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేసుల పూర్తి వివరాలు రెండు వారాల్లోగా అందించాలని, కింది కోర్టుల్లో ఉన్న డిశ్చార్జ్ పిటిషన్ల వివరాలు ఇవ్వాలని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలు అందించాలని సుప్రీం కోర్టు సూచించింది. సీబీఐ, ఈడీ కేసుల వివరాలు విడివిడిగా చార్ట్ రూపంలో అందించాలని, అన్ని వివరాలతో అఫిడవిట్లు రెండు వారాల్లో దాఖలు చేయాలని ఆదేశించింది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ఆలస్యమవుతోందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు గతంలో పిటిషన్ వేశారు. కేసు విచారణ మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. దీనిపై విచారణను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం చేపట్టింది. వాదనల సందర్భంగా.. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించినట్లు ఇరుపక్షాల న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలిస్తే తగిన ఆదేశాలు ఇస్తామని ధర్మానం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలు, ట్రయల్ కోర్టు, పెండింగ్ కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 13కు కోర్టు వాయిదా వేసింది.

### సుప్రీం కోర్టులో స్వల్ప అగ్ని ప్రమాదం

సుప్రీం కోర్టులో సోమవారం స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబరు 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలగడంతో వెంటనే సుప్రీం కోర్టు సెక్యూరిటీ, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని, ఈ ప్రమాదంలో ఎలాంటి నష్టం వాటిల్లలేదని సుప్రీం కోర్టు వర్గాలు తెలిపాయి. ఈ ఘటన కారణంగా 12వ నంబరు గదిలోని బెంచ్ నేటి విచారణలను నిలిపివేసింది.

# నిజాలు వెలికితీయాలి: షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

నిజాలు వెలికి తీయాలి... ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల స్పష్టం చేశారు. "పేదల పొట్టకొట్టి రూ.48 వేల కోట్ల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ప్రజా ప్రతినిధుల హస్తం ఉంది. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉంది. ఎవరికి దక్కాల్సిన వాటా వాళ్లకు చేరుతుండడంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్లు మూసుకుంది! గత మూడేళ్లలో ఏపీలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయింది. దీన్ని బట్టే మన చెక్ పోస్టుల పనితీరు ఎలా ఉందో అంచనా వేయొచ్చు. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం పోర్టుల వరకు ఎలా వెళుతోంది? గత ప్రభుత్వ పెద్దలకు రైస్ మాఫియాతో లింకులు ఉన్నాయా? ఇందులో మిల్లర్ల చేతివాటం ఉందా? రేషన్ డీలర్ల మాయాజాలమా? ప్రతి రోజు తనిఖీల సంగతేంటి? ఈ నిజాలు వెలికితీయాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు కమిటీ వేయాలి. లేకపోతే విచారణ బాధ్యతలు సీబీఐకి అప్పగించండి. ఏపీ అంటే అన్నపూర్ణమ్మ... మనది ప్రపంచానికి అన్నం పెట్టే రాష్ట్రం. అలాంటి రాష్ట్రాన్ని రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మార్చారు. కష్టపడి పంట పండించే రైతుకు కన్నీళ్లు దక్కుతుంటే... బియ్యం అక్రమార్కులకు కాసులు దక్కుతున్నాయి... ఇదీ మన రాష్ట్ర దుస్థితి" అంటూ షర్మిల సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. తన పోస్టుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను ట్యాగ్ చేశారు.

# "జిల్లా యువ ఉత్సవ్"లో యువత పెద్దఎత్తున పాల్గొనాలి



భీమవరం, ( రాయల్ జర్నలిజం), డిసెంబర్ 2 : యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు %డ% క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర (ఎన్.వై.కె) ఆధ్వర్యంలో డిసెంబర్ 7న వై ఎన్ కాలేజ్ నర్సాపురం నందు నిర్వహించనున్న "జిల్లా యువ ఉత్సవ్" గోడ పత్రికను సోమవారము స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువ ఉత్సవ్ లో భాగంగా ఇండియా ఏ2047 అనే అంశం పై స్పీచ్, చిత్రలేఖనం, కవిత్వం, మొబైల్ ఫొటోగ్రఫీ విభాగాలలో వ్యక్తిగత పోటీలు మరియు కల్చరల్ ట్రెడిషనల్, ఫోక్ (గ్రూప్), సైన్స్ ఎక్జిబిషన్ మేళా పోటీలలో గ్రూప్ మరియు వ్యక్తిగత పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో విజేతలను రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. అలాగే గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. కావున, జిల్లా లోని యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని అలాగే యువ ఉత్సవ్ లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలాన్నారు. యువ ఉత్సవ్ లో తమ పేర్లును https://forms.gle/ yQ2miKgq nNc7f R0న6 లింక్ నందు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాములకు ఈ 9989316106 మొబైల్ నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా ఏలూరు విజన్ లయన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ఎస్ఎమ్ సి హాస్పిటల్స్ ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ రాజు



ఏలూరు సిటి, ( రాయల్ జర్నలిజం)డిసెంబర్ 2 : ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్స్ ఆదివారం ఉదయం మండలం లోని పెదవేగి ఎస్ఎంసి హాస్పిటల్స్ లో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పేదవేగి లో నూతంగా కార్పొరేట్ స్థాయిలో నిర్మించి న ఎస్ఎమ్ సి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్స్ ని ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ పాస్ట్ ఇంటర్నే షనల్ డైరెక్టర్ పి. విజయ్ కుమార్ రాజు ప్రారంభించారు. ఎస్ఎమ్ సి విద్యా సంస్థల చైర్మన్ అండ్ పౌండ ర్ ఫాదర్ డొమినిక్ చుక్కా, ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ అవినాష్ రాజు చుక్కా, ఎస్ఎమ్ సి పాఠశాల, మరియు ఎస్ ఏం సి హాస్పిటల్స్ ఆర్గనైజింగ్ డైరెక్టర్ పావని చుక్కా నేతృత్వం లో నిర్మించిన ఈ ఎస్ఎమ్ సి హాస్పిటల్స్ లో మొదటి సారిగా జరిగిన సిల్వర్ జూబ్లి వేడుకల్లో ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ 25 ఏళ్లుగా సమాజానికి అందించిన సేవలను క్లబ్ ప్రతి నిధులు వివరించారు. పెదవేగిలో అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేషన్ స్థాయిలో నిర్మించిన మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆధునిక సౌకర్యాలు అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించ నున్నట్టు వివరించారు. ఈ హాస్పిటల్స్ లో సిల్వర్ జూబ్లి వేడుకల నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని విజయ్ కుమార్ రాజు అన్నారు. ఈ హాస్పిటల్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి, పావని అవినాష్ రాజు చుక్కా దంపతుల ముద్దుల తనయ చుక్కావంశపు చదువుల తల్లి డాక్టర్ తానియా రాజ్ ఎస్ఎమ్ సి హాస్పిటల్ ప్రధాన వైద్యురాలుగా వైద్య సేవలు అందించనున్నారు. ఈ హాస్పిటల్ లో పాముకాటు వల్ల, విష ప్రభావాలకు గురై ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారికి అత్యవసర వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు డయాబెటిక్, క్యాన్సర్, వంటి వ్యాధుల బారిన పడుతున్నారని అటువంటి వారికి వైద్య సేవలందించేందుకు ఎస్ఎమ్ సి హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని వివరించారు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు సిల్వర్ జూబ్లి వేడుకల సందర్భంగా 27 మంది నూతన సభ్యులకు క్లబ్ ప్రతినిధులు సభ్యత్వం కల్పించారు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మహిళా సాధికారత సాధన దిశగా సుమారు 5వేల మంది నీరు పేద మధ్య తరగతి మహిళలకు ఉపాధి అవకాశాలు పొందేలా కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణల్లో నైపుణ్యం పెంపొందించి మహిళలకు మెరుగైన ఆర్థిక పరిస్థితి కల్పించడమే కాకుండా కనీస జీవన ప్రమాణాలను చేరుకునేలా తీర్చిదిద్దిన అవినాష్ రాజ్ చుక్కాని ప్రతినిధులు అభినందించారు. క్లబ్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, విద్యార్దులకు ప్రోత్సాహక స్కాలర్ షిప్స్ వంటి ఎన్నోసేవా కార్యక్రమాలు లయన్ అవినాష్ రాజ్ నేతృత్వంలో నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. ఈకార్య క్రమానికి ఏలూరు విజన్ విజన్ లైన్స్ క్లబ్ గవర్నర్ లయన్స్ పి. విజయ్ కుమార్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఆద్వర్యంలో సాధ్యం కానీ సేవలు సమాజానికి అందించి జిల్లాలో ప్రథమస్థానం దక్కించుకుందని చెప్పారు. ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ద్వారా అవినాష్ రాజ్ నేతృత్వం లో గ్రామీణ మహిళలు ఆర్థికంగా బల పడేందుకు నైపుణ్యాత పెంపొందించేందుకు, స్కిల్ దవలప్ మెంట్ శిక్షణలో భాగంగా కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి సుమారు 4800 మంది మహిళలకు కుట్టు మిషన్ లు, 2500మంది నిరుపేద విద్యార్థి నులకు సైకిళ్ళు అందించి, ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ఉన్నత సేవా భావాలు ఔన్నత్యా న్ని పెంపొందించారని విజయ్ కుమార్ కొనియాడారు. పెదవేగిలో కార్పొరేట్ స్థాయి లో నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని ఎస్ఎమ్ సి పాఠశాలల పౌడర్ అండ్ చైర్మన్ ఫాదర్ డొమినిక్ చుక్కా, ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ అవినాష్ రాజ్ చుక్కా, పావని చుక్కా ఆలోచనలతో ఎస్ఎంసి హాస్పిటల్ నిర్మించి ప్రజలకు



ఆధునిక వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ మంది ప్రజలు డయాబెటిక్, కేన్సర్,గుండె సంబంధిత వ్యాధులతో బారిన పడుతున్నారని అన్నారు. ఎస్ ఎమ్ సి హాస్పిటల్ లో డాక్టర్ తానియారాజ్ గ్రామీణ ప్రాంతంలో వ్యాధుల నివారణను రేపటి నుండి చాలంజ్ గా తీసుకుని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని 27 మంది నూతన సభ్యులను ఏలూరు విజన్‌లైన్స్ క్లబ్ లో సభ్యత్వం కల్పించారు.ఈసందర్భంగా ఎస్ఎమ్ సి హాస్పిటల్ సుపీరియర్ డాక్టర్ తానియారాజ్ కి ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ప్రతి నిధులు ఆశీస్సులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎమ్ సి స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# తిరుమల అన్నప్రసాద కేంద్రంలో కియోస్క్ మెషిన్.. జస్ట్ స్కాన్ చేస్తే చాలు, సింపుల్‌గా!

అమరావతి : టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మెషిన్ ప్రారంభమైంది. టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి దీనిని ప్రారంభిం చారు.. ఈ మెషిన్‌ను సౌత్ ఇండియన్ బ్యాంక్ టీటీడీకి విరాళం గా అందించింది. ఈ మెషిన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందిచవచ్చు. నవంబర్ నెలలో కూడా మరో కియోస్క్ మెషిన్ ప్రారంభించారు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో ఏర్పాటు చేసిన కియోస్క్ మెషిన్‌ను టీటీడీ అడిషనల్ ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ఈ మెషిన్‌ను సౌత్ ఇండియన్ బ్యాంకు టీటీడీకి విరాళంగా అందించింది. టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఈ మెషిన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్ మిషన్ లోని క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా సులభతరంగా విరాళం ఇవ్వొచ్చు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో రాజేంద్ర, సౌత్ ఇండియన్ బ్యాంకు జనరల్ మేనేజర్ టీఎం మోహన్, ఏజీఎం మధు, చీఫ్ మేనేజర్ వెంకట్రావు, తిరుపతి బ్రాంచ్ హెడ్ అశోక్ వర్ధన్ పాల్గొన్నారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం రాత్రి హనుమంత వాహనంపై శ్రీ పట్టాభిరాముడి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా



మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు . రాత్రి 7 నుండి వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. హనుమంతుడు శ్రీరామచం ద్రునికి అనన్యభక్తుడు. త్రేతాయు గంలో శ్రీవారు శ్రీరాముడిగా అవతరించారు. ఆదిలక్ష్మి సీతగా మిథిలానగరంలో అవతరించి, స్వామిని వివాహమాడింది. భూదేవి అంశ అయిన వేదవతి కలియుగంలో పద్మావతిగా అవతరించింది. తన జాడను శ్రీవారికి తెలిపిన మహాభక్తుడైన ఆంజనేయుని కోరికను తీర్చడానికా అన్నట్టు అలమేలుమంగ బ్రహ్మోత్సవాలలో హనుమంతున్ని వాహనంగా చేసుకుంది. టీటీడీ ఈవో శ్రీ శ్యామల రావు, జేఈవో శ్రీ వీరబ్రహ్మం కలిసి డిసెంబర్ 6న పద్మ సరోవరంలో జరుగనున్న పంచమి తీర్థం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు వచ్చేందుకు, తిరిగి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిం చారు.శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన ఆదివారం రాత్రి హనుమంత వాహనసేవలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలి చ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 11 కళాబృందాలు, 252 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే శ్రీ ఆంజనేయం, శ్రీకృష్ణ లీలలు నృత్య రూపకాన్ని ప్రదర్శించి భక్తులను అలరించారు. కర్ణాటకకు చెందిన కళాకారులు నవదుర్గలు, అష్టలక్ష్మి వైభవం, శ్రీ ఆండాళ్ కళ్యాణం ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు. అదేవిధంగా కడప డ్రమ్స్, భరతనాట్యం, కోలాట నృత్యాలతో కనువిందు చేశారు.శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. తిరుచానూరు ఆస్థానమండపంలో ఉదయం 4.30 నుంచి 5.30 గంటల వరకు ఎస్వీ సంగీత నృత్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళధ్వని, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన పండితులచే చతుర్వేద పారాయణం నిర్వహించారుఉదయం 10 నుంచి 11 గంటల వరకు విజయవాడకు చెందిన డాక్టర్ టి.ఆల్వార్ బృందం ధార్మికోపన్యాసం, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హైదరాబాద్ కు చెందిన మహతి ఆర్ట్స్, లక్ష్మి బృందం వారిచే భక్తి సంగీత కార్యక్రమం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు తిరుపతికి చెందిన విజయ కుమారి బృందం హరికథ పారాయణం చేశారు. సాయంత్రం 4.30 నుంచి 6 గంటల వరకు తిరుపతికి చెందిన రంగనాథ్ బృందం అన్నమయ్య విన్నపాలు, సాయంత్రం 5:30 నుంచి 6 గంటల వరకు ఊంజల సేవలో సేలంకు చెందిన మాళవికా జోషి బృందం అన్నమయ్య సంకీర్తనలను సుమధు రంగా గానం చేశారు.అదేవిధంగా తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6.30 గంటలకు చెన్నైకి చెందిన గాయత్రి వెంకటేష్ గాత్రం, శైలజా కుమార్ బృందం కథాకళి, అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6.30 గంటల నుంచి శంకరి నాట్యశాలకు చెందిన భరద్వాజ్ కూచిపూడి నాట్యం ప్రదర్శించారు. శ్రీ రామచంద్ర పుష్కరిణి వద్ద సాయంత్రం 6:30 గంటలకు వాయునందన్ బ్రదర్స్ బృందం గాత్ర సంగీతం నిర్వహించారు. తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాయంత్రం 6.30 గంటల నుంచి లక్ష్మీ బృందం భరతనాట్య ప్రదర్శన జరిగింది.

# రాజమహేంద్రం టు ముంబై 2 గంటల్లోనే.. ఏపీ సర్కార్ రిక్వెస్ట్‌తో, మొత్తానికి ప్రారంభం



అమరావతి :తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ముంబైకి ఇండిగో ఎయిర్ బస్ సేవలు ప్రారంభమయ్యాయి. ఎయిర్ బస్సు సర్వీసుతో రాజమహేం ద్రవరం, ముంబైకి మధ్య దూరం తగ్గింది.. కేవలం 2 గంటల్లోనే ముంబై వెళ్లిపోవచ్చు. ఈ నెల 12 నుంచి న్యూఢిల్లీకి ఇక్కడ నుంచి విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. తిరుపతి-ముంబై విమాన సర్వీసు కూడా ప్రారంభమైంది. ఏపీ సర్కార్ రిక్వెస్ట్‌తో సర్వీసులు ప్రారంభం అయ్యాయి.రాజమహేంద్రవరం నుంచి కొత్తగా విమాన సర్వీస్ ప్రారంభమైంది. ఆదివారం రాజమహేంద్రవరం-ముంబై ఎయిర్‌బస్ విమాన సర్వీసు లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఇతర నేతలుతో పాటుగా ఏపీడీ జ్ఞానేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజమహేంద్రవరం నుంచి 114 మంది ప్రయాణికులతో రాత్రి 9 గంటలకు విమానం టేకాఫ్ కాగా.. ముంబై నుంచి 173 మంది ప్రయాణికులతో వచ్చిన మరో విమానానికి రన్‌వేపై వాటర్ కెనాన్ సెల్యూట్‌తో స్వాగతం పలికారు.రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు ఎయిర్‌బస్ రావడం ఇదే తొలిసారి అని చెబుతున్నారు. అతిథులంతా టెర్మినల్ భవనం దగ్గర ప్రయాణికులకు స్వాగతం పలికారు. అయితే ఎయిర్‌బస్ ముంబై నుంచి సాయంత్రం 6.45 గంటలకు వచ్చి 7.15 గంటలకు బయలుదేరాల్సి ఉండగా.. ప్రారంభోత్సవం కావడంతో గంటకు పైగా సర్వీసు ఆలస్యమైంది. రానుపోను కలిపి తొలి సర్వీసులో 287 మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగించారు. ఏపీ సర్కార్ రిక్వెస్ట్‌తో ఈ సర్వీస్ ప్రారంభమైంది.ఈ విమానం ప్రతి రోజూ సాయంత్రం 4.50 గంటలకు ముంబై నుంచి బయలుదేరి రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు 6.45 గంటలకు చేరుకుంటుంది. ఈ ఎయిర్‌బస్ రాత్రి 7.15 గంటలకు ఇక్కడ నుంచి తిరిగి బయలుదేరి రాత్రి 9.05 గంటలకు ముంబై చేరుకుంటుంది. ముంబై, రాజమహేంద్రవరం మధ్య కేవలం గంట 50 నిమిషాల ప్రయాణం ఉంటుంది.ఈనెల 12వ తేదీ నుంచి రాజమహేంద్రవరం నుంచి నేరుగా న్యూఢిల్లీకి ఇండిగో విమాన సర్వీసు ప్రారంభంకానుంది.మరోవైపు ముంబై నుంచి తిరుపతి ఎయిర్‌పోర్ట్ మధ్య ఇండిగో సంస్థ నూతన విమాన సర్వీసును ప్రారంభమైంది. ఈ విమానం ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు ముంబైలో బయలుదేరి ఉదయం 7.15 గంటలకు రేణిగుంటకు చేరుకుంటుంది. ఈ విమానం తిరిగి ఉదయం 7.45 గంటలకు బయలుదేరి ఉదయం 9.25 గంటలకు ముంబై వెళుతుంది. 186 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ విమానం ఆదివారం ఉదయం 183 మందితో రేణిగుంటకు చేరుకుని 186 మందితో తిరిగి వెళ్లింది. ముంబై-తిరుపతి మధ్య నేరుగా విమాన సర్వీసును ప్రారంభించాలని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడిని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఇటీవల కోరగా.. తాజాగా సర్వీస్ ప్రారంభమైంది.

# అమరావతిలో మరో ప్రతిష్టాత్మక సంస్థ.. ఇటీవలే కేంద్రం గ్రీన్ సిగ్నల్.. స్థల పరిశీలన, త్వరలో పనులు

అమరావతి : అమరావతిలో భారీ స్థాయిలో నిర్మించే ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కాలేజీకి 20 ఎకరాలు కేటాయిస్తూ సబ్ కమిటీ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల కేంద్రం అమరావతిలో ఈఎస్ఐ, మెడికల్ కాలేజీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 20 ఎకరాలు కేటాయించగా.. ఈఎస్ఐ, సీఆర్డీఏ అధికారులు ఆ స్థలాన్ని పరిశీలిం చారు. త్వరలోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కీలకమైన ఆస్పత్రి, మెడికల్ కాలేజీకి ముందడుగు పడింది. ఏపీ మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల అమరావతిలో ఈఎస్ఐ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ఏర్పాటుకు 20 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ ఆమోదం తెలిపిం ది. ఈ మేరకు నెక్కల్లు సమీపంలో సర్వే నంబరు 20లో ఈ-8 రహదారి పక్కన ఉన్న స్థలాన్ని ఈఎస్ఐ, సీఆర్డీఏ అధికారులు పరిశీలించారు. నేషనల్ హైవేకు అనుసంధానం, రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసే విధానం, దగ్గరలో స్థలాలు కేటాయించిన సంస్థల వివరాలను సీఆర్డీఏ అధికారులు ఈఎస్ఐ అధికారులకు వివరించారు. ఈఎస్ఐ ఆస్పత్రికి స్థలం కేటాయించిన ప్రాంతానికి సమీపంలోనే అమరావతి రైల్వే స్టేషన్ నిర్మాణం జరుగు తుందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం రాజధాని సెంట్రల్ పాయింట్‌గా ఉంటుందన్నారు. అమరావతిలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి, వైద్య, నర్సింగ్, ఫార్మసీ కళాశాలలు నిర్మించాల్సి ఉన్నందున.. భవిష్యత్ అవసరాల కోసం మరో 20 ఎకరాలు కేటాయిస్తే బాగుంటుందనే అంశంపై నా చర్చించారు.ఈ స్థలాన్ని పరిశీలిం చిన వారిలో ఈ బీమా, వైద్య సేవల డైరెక్టర్ వీ ఆంజనేయ, ఈఎస్ఐసీ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, జాయింట్ డైరెక్టర్ జి.జగదీప్ గాంధీ, తహసీల్దారు రవిబాబు, సీఐఎస్ ప్లానింగ్ అధికారి రవితేజలు ఉన్నారు. ఈఎస్ఐకి నాన్ పొల్యూషన్ ఇండస్ట్రియల్ జోన్ పక్కన (బిజినెస్ పార్క్) 20 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. కృష్ణాయపాలెం నుంచి నెక్కల్లు వరకు రహదారి పక్కన ఈ ప్రాంతం ఉంది. త్వరలోనే ఆస్పత్రికి నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించే




అవకాశం ఉంది.కేంద్రం అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటుగా 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఓకే చెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి.. విభజన తర్వాత తెలంగాణకు వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఏపీలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించి ంది.. ఈ మేరకు అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అమరావతిలో ఏర్పాటు చేయబోయే ఈ ఆస్పత్రి నిర్మాణం, నిర్వహణను ఈఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే.. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన పని ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాల నుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది .రాబోయే రోజుల్లో అమరావతికి కనెక్టివిటీ పెరగనుంది. నేషనల్ హైవేలు, రైలు మార్గాలు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు కూడా వస్తాయి అంటున్నారు. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఈఎస్ఐ పరిధిలోకి వస్తారు.. ఇలా పలు అంశాలను పరిశీలించి రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

# 2 ఏళ్లకే చేతికి రూ.32 లక్షలు.. అదరగొట్టిన స్టాక్ ఇదే.. ఇప్పుడు 1 షేరుకు 10 షేర్లు ఫ్రీ..!

అమరావతి : దేశీయ స్టాక్ మార్కెట్లో కొన్ని స్టాక్ అదరగొడుతుంటాయి. అలాంటి కోవకే చెందుతుంది ప్రముఖ సోలార్ ఎనర్జీ కంపెనీ స్టాక్. కేవలం 2 ఏళ్ల కాలంలోనే లక్ష రూపాయల పెట్టుబడిని రూ.32 లక్షలకుపైగా చేసింది. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది. 1 షేరు కొన్న వారికి 10 షేర్లుగా మార్చనున్నట్లు తెలిపింది. మరి ఆ స్టాక్ స్లిట్ గురించి తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు రిస్క్ ఉంటుంది. కానీ, రిస్క్ ఉన్న చోటే రివార్డ్ ఉంటుందని చాలా కంపెనీ స్టాక్స్ నిరూపించాయి. తక్కువ సమయంలోనే భారీ రిటర్న్ అందించాయి. అలాంటి కోవకే చెందుతుంది ప్రముఖ సోలార్ ఎనర్జీ రంగానికి చెందిన కంపెనీ ఇన్సోలేషన్ ఎనర్జీ లిమిటెడ్ స్టాక్. ఈ స్టాక్ గత రెండు సంవత్సరాల కాలంలోనే ఏకంగా 3200 శాతం పెరిగింది. లక్ష రూపాయలు పెట్టిన వారికి రెండేళ్లలోనే రూ.32 లక్షల లాభం అందించింది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ వివరాలు తెలుసుకుందాం.ఇన్సోలేషన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీని 2015లో ఏర్పాటు చేశారు. అధిక సామర్థ్యం గల సోలార్ ప్యానళ్లు, మాడ్యూల్స్ తయారు చేసే ప్రముఖ కంపెనీల్లో ఒకటిగా ఉంది. రాజస్తాన్లో జైపూర్ ప్రధాన కేంద్రంగా సేవలందిస్తోంది. ప్రస్తుతం 200 మెగా వాట్ల తయారీ యూనిట్ కలిగి ఉంది. అనుబంధ సంస్థ ద్వారా



తమ తయారీ సామర్థ్యాన్ని 500 మెగావాట్లకు పెంచుకోవాలనే ప్రణాళికలు ఉన్నాయని ఇటీవలే ప్రకటించింది. తయారీతో పాటు సోలార్ పవర్ కండిషనింగ్ యూనిట్స్, లీడ్ యాసిడ్ బ్యాటరీలు, ఈపీసీ సర్వీసులు సైతం అందిస్తోంది. ఈ కంపెనీకి ప్రధాన కస్టమర్లలో లైవ్ గార్డ్ ఎనర్జీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, లైవ్ ఫాస్ట్ బ్యాటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, శక్తి పంప్స్ ఇండియా లిమిటెడ్, మైక్రో టెక్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లమిటెడ్, సన్ రూఫ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వంటివి కంపెనీలు ఉన్నాయి.

స్టాక్ స్లిట్.. : ఇన్సోలేషన్ లిమిటెడ్ కంపెనీ ఇటీవలే స్టాక్ స్లిట్ ప్రకటించింది. అంటే ప్రస్తుతం ఉన్న 10 ముఖ విలువ గల ఒక్కో షేరును 1 ఫేస్ వాల్యూ గల 10 ఈక్విటీ షేర్లుగా విభజించనుంది. రిటైల్ కస్టమర్లకు తమ షేర్లను మరింత అందుబాటు ధరలోకి తీసుకొచ్చేందుకే ఈ స్టాక్ స్లిట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీంతో ఈ స్టాక్ ధర పది రెట్లు తగ్గిపోనుంది. కంపెనీ బోర్డ్ ఆమోదం పొందిన తర్వాతా రెండు నెలల్లో ఈ స్టాక్ స్లిట్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలిపింది. ఇటీవలే ఆశిష్ కచోలియాకు చెందిన కంపెనీ బెంగాల్ ఫైనాన్స్ అండ్ ఇన్వెస్ట్‌మెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలే ప్రొఫెషనల్ ఇష్యూ ద్వారా రూ.3,287 కోట్లతో 1,21,600 షేర్లు కొనుగోలు చేసింది.ఇక స్టాక్ పని తీరు గమనిస్తే.. డిసెంబర్ 2వ తేదీన స్టాక్ మార్కెట్ సూచీలు ప్రారంభమవగానే ఈ స్టాక్ స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. ప్రస్తుతం 0.57 శాతం నష్టంతో రూ.4151 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఇక గత నెల రోజుల్లో ఈ స్టాక్ 5.52 శాతం పెరిగింది. గడిచిన ఆరు నెలల్లో 80 శాతం లాభాలు ఇచ్చింది. గత ఏడాది కాలంలోనే ఏకంగా 532 శాతం లాభాలు అందించింది. గడిచిన 5 సంవత్సరాల కాలంలో 4179 శాతం పెరిగింది. ఐదేళ్ల క్రితం లక్ష పెడితే ఇప్పుడు ఆ విలువ రూ.42 లక్షలకుపైగా ఉంటుంది.

# Cong workers scuffle with police in Lucknow as party delegation stopped from going to Sambhal

Scores of Congress workers raised slogans and jostled with police personnel outside the party's office in Lucknow on Monday as they were prevented from going towards violence-hit Sambhal.Police had on Sunday night erected barricades outside the party's office in the state capital and the residences of its several leaders who were to accompany the unit's chief Ajay Rai on the Congress' planned fact-finding visit to Sambhal.As Congress workers, led by Rai, attempted to set out for Sambhal on Monday, police stopped them at the barricades, resulting in noisy scenes and chaos.The party termed "anti-democratic" the act by the police to stop its leaders from heading for the violence-hit district.Tension has been brewing in Sambhal since November 19, when a Mughal-era mosque was surveyed on court orders following claims that a Harihar temple previously stood at the site.Violence erupted during a second survey on November 24 as protesters gathered near Shahi Jama Masjid and clashed with security personnel. Four people died and several others were injured in the violence that ensued.Speaking to reporters on



Monday, the Congress' Sambhal city president Tauqeer Ahmed said that a delegation of the Uttar Pradesh Congress was to reach Sambhal under Rai's leadership to offer condolences to the grieving families, take stock of the situation and appeal for peace."Earlier, the district officer had imposed a ban on entering Sambhal till November 30, before that we had announced the delegation's visit on December 2. But now, the police administration is stopping everyone from coming to Sambhal. This is against democracy," Ahmed said.He claimed that the Uttar Pradesh government and the Sambhal district administration completely failed to contain the violence in Sambhal.In Lucknow, heavy police force was deployed outside the Congress' office in the Mall Avenue locality. Rai, along with other party leaders and workers, were seen trying to force their way through the barricades. Leader of the Congress Legislature Party in the Uttar Pradesh Legislative Assembly Aradhana Mishra said, "The incident in Sambhal is not just another ordinary incident. It is a big incident. The Congress delegation under Ajay Rai wanted to go there on a fact-finding mission. Since yesterday (Sunday) night, I have been placed under house arrest. Our party leaders are being stopped.""This is complete anarchy on the part of the government. The government is trying to hide its failure by citing the imposition of section 163 (power to issue an order in urgent cases of nuisance or apprehended danger) of the Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS), and is not allowing us to go there (Sambhal) from Lucknow," Mishra added.She added that section 163 of the BNSS is imposed in Sambhal, and not in Lucknow.Speaking to PTI earlier in the day, Rai said, "We had decided to visit Sambhal on December 2 as the government ban on the entry of public representatives was to be lifted by November 30. Now, they have suddenly extended the ban till December 10. The government clearly wants to hide its flaws."The Uttar Pradesh Congress chief spent the night at the Congress committee office along with several party workers."If prevented, we would agitate peacefully in a Gandhian way as we are followers of Mahatma Gandhi," Rai had said then.Several Samajwadi Party (SP) lawmakers, including its Sambhal MP, were stopped from entering the violence-hit district on Saturday as the administration extended the ban on the entry of outsiders and public representatives into the area till December 10 to maintain "peace and order".The ban on outsiders' entry was to expire on Saturday.The curbs under section 163 (power to issue order in urgent cases of nuisance or apprehended danger) of the BNSS, set to expire on Sunday, have now been extended till December 31.Amid tight security, members of a judicial commission on Sunday visited the Shahi Jama Masjid and other areas that witnessed violence on November 24.

# Lok Sabha adjourned for the day amid oppn protests on Adani row, Sambhal violence

Lok Sabha proceedings were adjourned for the day on Monday amid protests by opposition members over the Adani indictment row, recent violence in Uttar Pradesh's Sambhal and other issues.As soon as the House reconvened at 12 noon after the first adjournment, opposition members rushed into the Well and started raising slogans and issues of the indictment of industrialist Gautam Adani in a US court on bribery charges and the Sambhal violence.While some members were in the Well, others stood in the aisle and raised slogans.Amid the din, the Coastal Shipping Bill, 2024, was introduced by Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal.The BJP's Sandhya Ray, who was in the Chair, urged the protesting members to allow the House to function. She pointed out that voters of the country were watching and their issues must be raised.With the opposition members not relenting, Ray adjourned the House for the day.When the House convened at 11 am, opposition members rushed into the Well to demand a discussion on the issues being raised by them.Speaker Om Birla asked them to allow the Question Hour and said they could take up their issues later. Amid the din, one question was taken up.However, the opposition members ignored the speaker's pleas, following which he adjourned the House till 12 noon.The Lok Sabha proceedings were washed out last week as well due to protests by the opposition



members on the same issues.Before the House assembled, Parliamentary Affairs Minister Kiren Rijiju was seen speaking to Congress leader K C Venugopal near the opposition benches. Congress member Gaurav Gogoi and DMK leader T R Baalu were also present.After the first adjournment, some of the opposition leaders including Congress' Venugopal, DMK's Baalu, TMC's Kalyan Banerjee and Samajwadi Party members Dharmendra Yadav and Zia ur Rehman Barq were seen going to the speaker's office together.The Adani Group has maintained that Gautam Adani and his nephew Sagar have not been charged with any violation of the US Foreign Corrupt Practices Act (FCPA) in the indictment filed by US authorities in a New York court in the bribery case.


# Oppn, BJP MPs debate Bhagwat's population remarks

A day after RSS chief Mohan Bhagwat expressed concern over declining population growth, BJP leaders welcomed his remarks while the opposition asked where will additional resources come from in case of an increase.Food prices are high and the government has "failed" to create employment opportunities for people, they said.Speaking at an event in Nagpur on Sunday, Bhagwat highlighted the vital role of families and warned that according to population science, if a society's total fertility rate dips below 2.1, it could face extinction."So when we say 2.1, this means it should be more, at least three. The (population) science says so," the Rashtriya Swayamsevak Sangh (RSS) chief said and described the declining population growth as a "serious



concern".Asked about Bhagwat's remarks, BJP leader Manoj Tiwari said they are in national interest."The RSS is a patriotic organisation. If Mohan Bhagwat ji has said something, then it would certainly be in the national interest. So it should be analysed positively," Tiwari told PTI outside Parliament.BJP MP from Meerut Arun Govil spoke on similar lines."His ideas are in the national interest. He is a mature person, if he has given this statement, it is for the good of the country and it must be right," he told PTI.Opposition leaders, however, questioned Bhagwat and the BJP over his remarks.Congress Lok Sabha MP from Katihar Tariq Anwar said Bhagwat's remarks were in contrast to what BJP leaders have been saying on the issue of population."What he (Bhagwat) is saying is contradictory because BJP leaders are saying the population should be controlled. They should clear these contradictions and the government should come out with a policy on population," he said.Azad Samaj Party (Kanshi Ram) MP Chandra Shekhar asked where will the additional resources to support an increased population come from."Such statements are made with a political agenda and people have to pay (the price) for them," the Nagina MP told PTI.If managed properly, India's population is a useful resource, he said. "If we start manufacturing, people will get employment. But the government has failed in this," he added.Congress Rajya Sabha MP Renuka Chowdhury said, "I respect Mohan Bhagwat ji, but what experience does he have of bringing up a child?"She further said, "Everything is adulterated, food prices are high and when they (children) grow up, they don't get employment. What do people need more children for?"

# Cyclone Fengal Wreaks Havoc in Tamil Nadu By Disrupting Flights



Chennai is reeling under the impact of Cy clone Fengal. It has already caused maximum devastation. The cyclone formed in the Bay of Bengal and brought extremely heavy rains to Tamil Nadu. The downpour has caused severe flooding in several areas.We have come to know that a disaster was supposed to happen but averted at the Chennai airport. The reason for the same is the cyclone. An IndiGo Airlines Airbus attempted to land but was forced to abort due to adverse weather conditions. The flight lost control momentarily before regaining altitude.A video of the incident has gone viral on social media, highlighting the intensity of the cyclone's impact. The storm has also affected neighboring Puducherry. The tourist areas have been closed as a precautionary measure.The government officials are closely monitoring the situation. The cyclone continues to pose challenges for residents and emergency response teams in the region. The government of Tamilnadu is requesting everyone to avoid travelling to the state. The tourists also can stay in their places and not roam around as the situation is not favourable.

# Ex-Girlfriend Discards 5900 Cr Bitcoin Treasure!



Imagine striking gold, only to have it buried under a mountain of trash literally. That's what happened to James Howells, whose Bitcoin fortune, worth a jaw-dropping Rs 5,900 crore, now lies forgotten in a landfill in Newport, Wales. The culprit? His ex-girlfriend, Halfina Eddy-Evans, who inadvertently discarded the hard drive containing the key to his digital treasure nearly a decade ago. What was intended to be a simple cleanup request ended up as an accidental burial of one of the most valuable fortunes ever lost.In an interview with The Daily Mail, Eddy-Evans explained that she was just following Howells' orders, unaware of the future consequences. "I threw away his rubbish. He asked me to," she admitted. "I didn't know what was inside, and losing it wasn't my fault." A classic case of "what you don't know can't hurt you," right? Well, unless it's 8,000 Bitcoins!The saga began in 2009 when Howells mined the cryptocurrency, forgetting about it until years later, when he discovered the drive was lost, sitting somewhere beneath 100,000 tonnes of waste in a landfill. The value has since sky-rocketed, and now Howells is suing the Newport City Council for Rs 4,900 crore, desperate to recover the drive. But the council's response? A firm "no." They cite environmental concerns and permit restrictions as reasons not to dig up the treasure.As the legal battle drags on, Eddy-Evans has made it clear she's not interested in the fortune, but rather in putting an end to the drama. "I hope he finds it, but I don't want any part of it," she says. Meanwhile, Howells promises to donate 10% of the newfound fortune to turn Newport into the UK's version of Dubai or Las Vegas. Because, of course, if you find a treasure chest, you may as well build a new city on top of it, right?

# Elon Musk Plans to Reach Mars in 90 Days



Elon Musk has ambitious plans to almost cut travel time to Mars. Currently missions to Mars take 6 to 9 months. Musk believes new technology can reduce this time to just 90 days.The key lies in the proper design and propulsion of SpaceX's Starship. A fully loaded Starship could reach speeds approx. over 36,000 km/h. It could travel from Earth to Mars in 80 to 100 days at this speed. This depends on the planets' positions in orbit.Current spacecraft travel at about 39,600 km/h. However, Starship's advanced systems can improve travel time. Musk also envisions even faster journeys in the future.Orbital refueling and stronger engines could cut the trip to 45 days. This man involve reaching speeds of about 38,000 km/h. Also SpaceX plans to use fuel tankers for mid-journey refueling. This refueling will allow the spacecraft to accelerate further.Shorter trips to Mars have major benefits.They reduce astronauts' exposure to cosmic radiation. They also make it easier to carry fewer supplies. SpaceX is pushing the boundaries of space travel. These advancements bring the dream of Mars colonization closer.Starship is preparing for its first orbital launch soon. SpaceX recently completed the sixth flight of Starship Super Heavy. The seventh flight is planned for 2025. The space community eagerly watches these developments. Elon Musk's efforts may redefine interplanetary exploration.

# Football Match Turns Chaotic: Over 100 feared dead in stadium violence



In a devastating incident in Guinea, West Africa, a football match turned tragic when violent clashes erupted between fans, resulting in the deaths of nearly 100 individuals. The confrontation was ignited by a disputed referee's decision during a game held in Jerekore, the nation's second-largest city. This match was part of a tournament paying tribute to Mamdi Dumbuya, a prominent figure in the Guinean military junta. The disagreement over the referee's call led supporters of one team to invade the pitch, sparking a violent conflict with the opposing team's fans.The situation escalated rapidly as thousands of supporters took to the streets, attacking each other and causing widespread chaos. Some of the rioters went as far as setting the local police station on fire, adding to the turmoil. The clashes were not only marked by physical confrontations but also led to a significant loss of life, with many more individuals left with serious injuries. The aftermath of these events saw social media flooded with harrowing images of bodies strewn across the streets, painting a grim picture of the day's violence.A doctor from a local hospital, speaking to the press, confirmed the grim toll of the violence, stating that nearly 100 people had lost their lives in the clashes. He also warned that the number of fatalities might increase as more information comes to light. This tragic event has not only shocked Guinea but has drawn international attention to the dangers of fan violence at sporting events.


# Trump Taps Tiffany's In-Law: Nepotism or Strategy?



In the grand theater of American politics, where power often mingles with drama, nepotism has once again claimed the spotlight. This time, the spotlight shines on Donald Trump, who has appointed Massad Boulos, father-in-law to his daughter Tiffany, as a senior adviser on Arab and Middle Eastern affairs. It's a move that feels more like an episode of Succession than a political appointment, where family loyalty trumps meritocracy. Critics argue that this decision isn't about qualifications but about keeping the family brand intact. Boulos, a Lebanese billionaire, has been pivotal in courting Arab American voters many of whom have historically been wary of Trump's policies on Israel.Massad Boulos is no ordinary appointee; he's been heralded by Trump as a "dealmaker" with a vision for Middle Eastern peace. Trump's social media announcement painted Boulos as a seasoned diplomat with deep international connections and unwavering Republican ideals, perfectly aligned with Trump's agenda. However, the choice has sparked concerns about conflicts of interest, nepotism, and the prioritization of familial connections over expertise. This isn't Trump's first foray into mixing family and politics; his previous administration famously relied on his daughter Ivanka and son-in-law Jared Kushner, cementing the family-first approach to governance.As Boulos steps into his influential new role, he carries the dual expectations of representing the Arab American community while maintaining Trump's political foothold. His campaign efforts to win over Arab American voters in key swing states, such as Michi gan, were instrumental to Tru mp's strategy. While Boulos is praised for his ability to connect with diverse audiences, skeptics question whether his familial ties can lead to meaningful policy-making or if this appointment is just another move in the Trump playbook of political theatrics. The overlapping of personal relationships and public service continues to muddy the waters of transparency and accountability.In this latest chapter of political nepotism, it's hard not to chuckle at the farcical nature of it all. American politics seems less like a meritocracy and more like a family board game, where the dice are loaded, and every roll favors a relative. Watching this familial saga unfold, one might wonder if the next Cabinet meeting will resemble a holiday dinner, complete with baked pies and a side of political ambition just don't forget to save a slice for Uncle Sam!

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM








# ఛాంపియన్స్ ట్రోఫీ గురించి షోయబ్ అక్తర్ ఇండియా పై ఘాటైన వ్యాఖ్యలు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిర్ణయాలకు సంబంధించిన విషయాలపై పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ తనదైన శైలిలో స్పందించాడు. పీసీబీ కొన్ని డిమాండ్లు చేసినప్పటికీ, ఈ టోర్నమెంట్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించబడుతుందని ఇప్పటికే స్పష్టమైంది. కానీ, పీసీబీ భారతదేశంలో నిర్వహించే అన్ని ఐసీసీ ఈవెంట్‌ల కోసం కూడా అదే విధానాన్ని అనుసరించాలని కోరింది, ఇది కొత్త చర్చలకు దారితీసింది.పీసీబీ బలమైన నిర్ణయాలు తీసుకోవడంపై అక్తర్ సానుకూలంగా ఉన్నప్పటికీ, టీమిండియానును పాకిస్థాన్ కు పంపకుండా ఉండటం పట్ల ఆయన వ్యతిరేకించాడు. "మీరు హోస్టింగ్ హక్కులు పొందుతున్నప్పుడు, ఆదాయంలో భాగస్వామ్యం అందుతుందని అర్థం చేసుకోవాలి. పీసీబీ తన స్థానాన్ని బలంగా ఉంచింది, అది సరైనదే. కానీ మనం భారత్‌లో ఐసీసీ ఈవెంట్‌లకు వెళ్లాలి. అక్కడకి వెళ్లి వారిని వారి సొంత మైదానంలో ఓడించాలి," అంటూ అక్తర్ తన ఉగ్రమైన అభిప్రాయాన్ని వెల్లడించి కొత్త చర్చలకు తెర లేపాడు. హైబ్రిడ్ మోడల్ ప్రకారం, భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో నిర్వహించబడతాయి. భారత్ నాకౌట్ దశకు చేరితే, సెమీఫైనల్‌లు, ఫైనల్ కూడా దుబాయ్‌లో జరుగుతాయి. భారత్ ముందుకు సాగకపోతే, ఈ కీలక మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోనే జరుగుతాయి.భారత్‌తో భవిష్యత్ లో స్నేహ పూర్వక బంధాన్ని ఏర్పరచుకోవడం అనివార్యం అని షోయబ్ అక్తర్ పేర్కొన్నాడు. కానీ పాకిస్థాన్ జట్టును భారత మైదానంలోనే విజయం సాధించగల శక్తివంతమైన జట్టుగా తయారు చేయాలని సూచించాడు. "వహీన్ ఉన్హే మార్కే ఆవో" అంటే, వారి సొంత గడ్డపై వారిని ఓడించడమే మా అసలు లక్ష్యమై ఉండాలి అని స్పష్టం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీని పూర్తి స్థాయిలో పాకిస్థాన్‌లో నిర్వహించాలని పీసీబీ ప్రాధాన్యత ఇవ్వగా, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా హైబ్రిడ్ మోడల్‌నే ఆమోదించారు. అయితే, ఈ డిమాండ్‌లు పీసీబీ యొక్క బలమైన వైఖరిని ప్రదర్శించాయి.షోయబ్ అక్తర్ మాటలతో, పీసీబీ, ఐసీసీ, భారత్ పక్కాపాటి వ్యూహాలను రూపొందించుకోవాల్సిన అవసరం స్పష్టమైంది. పాకిస్థాన్ క్రికెట్ జట్టు తమ ప్రతిభను మెరుగుపరుచుకొని, ఎక్కడైనా, ఎవరితోనైనా పోటీపడగలదని ప్రపంచానికి చాటాలని పేర్కొన్నాడు.

# మహ్మద్ షమీ టీమ్ ఇండియాలో చేరనున్నారా? ఆ రిపోర్టులో ఏముంది?



భారత క్రికెట్ నియంత్రణ మండలి మహ్మద్ షమీ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిని పెట్టి, అతని ఫిట్‌నెస్‌ను నిర్ధారించడానికి నిశితంగా పరిశీలిస్తోంది. గతంలో గాయంతో క్రికెట్‌కి దూరమైన షమీ, ప్రస్తుతం రంజీ ట్రోఫీతో పాటూ సయ్యద్ ముస్తాక్ అలీ %%20 టోర్నమెంట్‌లో కూడా తన రాష్ట్రం బెంగాల్ తరఫున అద్భుతంగా రాణిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు భాగస్వామ్యం ఉంటుందా అనే ప్రశ్న ఉత్కంఠ రేపుతోంది.ఒకవేళ షమీ తన ఫిట్‌నెస్‌ను పూర్తిగా నిరూపించుకుంటే.. అతని రాక భారత బౌలింగ్ దళానికి మరింత బలాన్ని అందించడం ఖాయం. రాజ్‌కోట్‌లోని క్యాంప్‌లో బిసిసిఐ స్పోర్ట్స్ సైన్స్ విభాగం, జాతీయ సెలెక్టర్ అతని ప్రదర్శనను విశ్లేషిస్తున్నారు. స్పోర్ట్స్ సైన్స్ విభాగం నుండి ఆమోదం పొందిన తరువాతే షమీ భారత టెస్టు జట్టులో స్థానం పొందే అవకాశం ఉంది.తాజా గేమ్‌లలో, షమీ తన అద్భుతమైన స్పెల్‌తో మెరిసాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో మేఘాలయపై జరిగిన మ్యాచ్‌లో షమీ 4 ఓవర్లలో కేవలం 16 పరుగులు మాత్రమే ఇచ్చి, తన వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ప్రదర్శన మేఘాలయను కేవలం 127 పరుగుల వద్ద ఆపడానికి కీలకమైంది. అనంతరం, బెంగాల్ ఆరు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. అభిషేక్ పోరెల్ తన వేగవంతమైన 61 పరుగులతో, రిట్టిక్ ఛటర్జీతో కలిసి లక్ష్యాన్ని సునాయాసంగా చేధించాడు. ఇది షమీ కోలుకుని తన శక్తిని చాటిన తొలి ప్రదర్శన అని చెప్పవచ్చు. మరోవైపు, హైదరాబాద్‌తో జరిగిన గ్రూప్ పోటీలో పంజాబ్ తన జట్టు సమన్వయంతో అదిరిపోయే విజయాన్ని సాధించింది. నమన ధీర్ అద్భుతమైన 5/19 గణాంకాలను అందించి తన ప్రతిభను చాటాడు.మొత్తంగా, మహ్మద్ షమీ భారత జట్టులోకి తిరిగి రావడం జట్టు ఆవశ్యకతకు మాత్రమే కాకుండా, ఆసియా క్రికెట్ దృశ్యానికి కూడా ప్రాధాన్యమవుతుంది. ఇప్పుడు, అతని ఫిట్‌నెస్ రిపోర్ట్ మరియు బిసిసిఐ నిర్ణయం తుది నిర్ణయాన్ని నిర్దేశిస్తుంది.



# రూ.800 కోట్ల వసూళ్లకి తమన్నా కారణమా?

బాలీవుడ్‌లో రూ.50 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన స్త్రీ 2 సినిమా వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.800 కోట్లకు పైగా వసూళ్లు దక్కించుకున్న విషయం తెల్సిందే. దాదాపు ఎనిమిది వారాల పాటు స్త్రీ 2 జోరు కొనసాగుతూనే వచ్చింది. మొదటి వారంతో పోల్చితే ఆ తర్వాత వారం ఎక్కువ వసూళ్లు నమోదు అయ్యాయి. సౌత్‌లో పెద్దగా ప్రమోట్ చేయలేదు కానీ ఈజీగా వెయ్యి కోట్ల వసూళ్లు నమోదు అయ్యేవి. హర్రర్ కామెడీ కాన్సెప్ట్‌తో వచ్చిన స్త్రీ 2 సినిమాలో తమన్నా ఐటెం సాంగ్ చేసిన విషయం తెల్సిందే. థియేటర్ రిలీజ్‌లో సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌లోనూ అత్యధిక వ్యూస్ సొంతం చేసుకుంది అంటూ అధికారిక సమాచారం అందుతోంది.రాజ్ కుమార్ రావు హీరోగా, శ్రద్దా కపూర్ హీరోయిన్‌గా రూపొందిన ఈ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకత్వం వహించారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా సాధించిన వసూళ్లకు ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. ప్రస్తుతం హర్రర్ కామెడీ జోనర్ సినిమాలకు మంచి స్పందన వస్తుందని, మరిన్ని సినిమాలు ఇదే జోనర్‌లో తీసుకు రావాలని మేకర్స్ భావిస్తున్నారు. అయితే మిల్కీ బ్యూటీ తమన్నా మాత్రం ఇటీవల ఒక ఇంటర్వ్యూలో స్త్రీ 2 సినిమా సూపర్ హిట్ కావడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద స్త్రీ 2 సినిమా భారీ వసూళ్లు సాధించడం తనకు చాలా సంతోషాన్ని కలిగించింది అంది. అంతే కాకుండా ముందు ముందు అలాంటి స్త్రీ 2 వంటి ఐటెం సాంగ్స్‌లో నటిస్తాను అంటూ ప్రకటించింది.జైలర్ సినిమా కావాలయ్యా పాట తర్వాత స్త్రీ 2 లో చేసిన పాటకు మంచి స్పందన వచ్చింది. స్త్రీ 2 సినిమా అంత పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంలో తాను చేసిన ఐటెం సాంగ్ అత్యంత కీలక పాత్ర పోషించినట్లుగా తమన్నా చెప్పుకొచ్చింది. తన వల్లే ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది అంటూ ఒక మాటను వదిలేసింది. దాంతో ఇప్పుడు అంతా తమన్నా వల్లే ఆ రూ.800 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయా అంటూ ప్రశ్నిస్తున్నారు. తమన్నా చేసిన వ్యాఖ్యలను చాలా మంది విమర్శిస్తూ ఉంటే, కొందరు ఆమె సన్నిహితులు, ఫ్యాన్స్ మాత్రం స్త్రీ 2 విజయంలో తమన్నా పాత్ర కీలకం అంటూ కామెంట్స్ చేస్తున్నారు.మంచి కథ, తీసిన విధానం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, నటీనటుల నటన ఇలా ప్రతి ఒక్కటి కలిసి సెట్ కావడంతో పాటు ఐటెం సాంగ్ సరిగ్గా కుదరడం వల్లే భారీ వసూళ్లు నమోదు కావడం జరిగింది. అంతే తప్ప ఒక్క ఐటెం సాంగ్‌తోనే సినిమా అన్ని వందల కోట్ల వసూళ్లు ఎలా నమోదు చేస్తుంది అంటూ బాక్సాఫీస్ వర్గాల వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమన్నా ఐటెం సాంగ్ చేయడం వల్ల సినిమాలు హిట్ అవుతాయి అంటూ ఒక సెంటిమెంట్ కొనసాగుతూ వస్తుంది. ఆ సెంటిమెంట్ ఎక్కడి వరకు వెళ్తుంది అనేది చూడాలి.

# 'స్పిరిట్' స్పెషల్ సాంగ్ ఇంట్రస్టింగ్ రూమర్!



ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమాతో పాటు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ రెండు సినిమాల షూటింగ్స్ సమాంతరంగా జరుగుతున్నాయి. రాజాసాబ్ సినిమా జనవరి వరకు షూటింగ్ పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక ఫౌజీ సినిమాను సమ్మర్ వరకు పూర్తి చేస్తారని తెలుస్తోంది. ఆ రెండు సినిమాల షూటింగ్స్ ఒక కొలిక్కి వచ్చిన తర్వాత సందీప్ వంగ దర్శకత్వంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా ప్రారంభం కాబోతున్న విషయం తెల్సిందే. సినిమా షూటింగ్‌కి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి.సందీప్ వంగ గత చిత్రాల అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ముఖ్యంగా రణబీర్ కపూర్‌తో ఆయన రూపొందించిన యానిమల్ సినిమా దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టిన విషయం తెల్సిందే. దాంతో స్పిరిట్ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు సందీప్ వంగ స్క్రిప్ట్‌ను రెడీ చేశాడట. ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్న ఈ సినిమా గురించి ఒక ఆసక్తికర పుకారు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. స్పిరిట్‌లో చాలా స్పెషల్‌గా ఒక ఐటెం సాంగ్ ఉండబోతుందట. ఆ పాట కోసం ఇప్పటికే హర్షవర్ధన్ రామేశ్వర్ ట్యూన్‌ని రెడీ చేయడం జరిగిందట.ఆ స్పెషల్ సాంగ్‌లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్, సౌత్‌లోనూ మంచి గుర్తింపు ఉన్న ముద్దుగుమ్మ కియారా అద్వానీ చేయబోతుందని అంటున్నారు. స్పిరిట్‌లో హీరోయిన్ ఎవరు అనే విషయమై ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఇప్పటికే సినిమాలో ఐటెం సాంగ్‌ను కియారా అద్వానీతో చేయించబోతున్నారు అనే వార్తలు వస్తున్నాయి. ఇది ఎంతవరకు నిజం అనే విషయమై తెలియాల్సి ఉంది. కానీ కియారా అద్వానీ వంటి స్టార్‌తో ఐటెం సాంగ్ చేయిస్తే కచ్చితంగా పాన్ ఇండియా రేంజ్‌లో సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారితో పాటు ప్రభాస్ ఫ్యాన్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో సినిమా అనగానే చాలా వైల్డ్‌గా సన్నివేశాలు ఉంటాయని అంతా భావిస్తున్నారు. యానిమల్ సినిమాలో హింస ఎక్కువ అయ్యిందని విమర్శలు వచ్చినా వసూళ్లు అదే స్థాయిలో వచ్చాయి. కనుక అస్సలు తగ్గకుండా సినిమాను భారీ ఎత్తున వైల్డ్ యాక్షన్ సీన్స్‌తో చేయాలని దర్శకుడు సందీప్ వంగ భావిస్తున్నాడు. ప్రభాస్‌ను వైల్డ్‌గా చూపిస్తే ప్రేక్షకులు ఎంత వరకు ఆధరిస్తారు అనేది చూడాలి. మొత్తానికి స్పిరిట్ సినిమా గురించిన ప్రతి అప్‌డేట్, పుకారు సినిమాపై అంచనాలను పెంచేస్తూ ఉంది అనడంలో సందేహం లేదు. మరోసారి స్పిరిట్ సినిమా గురించి వార్తలు మీడియా సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి.



# సర్ ప్రైజ్‌కు సిద్ధమవుతున్న రాజాసాబ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుంచి నెక్ట్స్ రాబోయే మూవీ 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. హర్రర్ కామెడీ థ్రిల్లర్ జోనర్ లో ఈ సినిమాని మారుతి రెడీ చేస్తున్నాడు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు.సంజయ్ దత్ మూవీలో ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. ఇదిలా ఉంటే కల్కి 2898ఏడీ లాంటి సూపర్ హిట్ తర్వాత ప్రభాస్ నుంచి ఈ చిత్రం రాబోతోంది. అయితే ప్రభాస్ కెరియర్ లో తక్కువ బజ్ ఉన్న చిత్రంగా 'ది రాజాసాబ్' ఉండేది. కానీ పోస్టర్స్, గ్లింప్స్ తో మూవీ పైన అంచనాలు పెంచేశారు. ఈ మధ్య వచ్చిన పోస్టర్ లో ప్రభాస్ ఓల్డ్ లుక్ లో సింహాసనంపై కూర్చొని ఉన్నట్లు చూపించారు.అంటే ప్రభాస్ ఈ సినిమాలో ఏమైనా డ్యూయల్ రోల్ చేస్తున్నాడా అనే ప్రశ్న ఫ్యాన్స్ నుంచి వినిపిస్తోంది. దీనిపై మేకర్స్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇక ఈ మూవీ షూటింగ్ చివరి దశకి వచ్చేసిందంట. డిసెంబర్ నెలఖారుకి మూవీ షూటింగ్ మొత్తం కంప్లీట్ కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే సర్ ప్రైజ్ కూడా ప్లాన్ చేస్తున్నారు. క్రిస్మస్ కి 'ది రాజాసాబ్' నుంచి టీజర్ రిలీజ్ చేసే ప్లాన్ లో మారుతి ఉన్నారని తెలుస్తోంది.అలాగే సంక్రాంతి కానుకగా ఒక మాస్ సాంగ్ ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ప్రయత్నం జరుగుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ డాన్స్ మూమెంట్స్ ఉంటాయని ఇప్పటికే మ్యూజిక్ డైరెక్టర్ థమన్ చెప్పారు. అదిరిపోయే మాస్ బీట్స్ ని ఇస్తున్నట్లు ఓ ఈవెంట్ లో క్లారిటీ ఇచ్చారు. దానికి తగ్గట్లుగానే ఈ చిత్రంలో ప్రభాస్ క్యారెక్టర్ లుక్స్ కూడా చాలా డిఫరెంట్ గా ఉన్నాయి. అలాగే అందంగా కనిపిస్తున్నాడు.అందుకే ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై కొంత ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకున్నారు. మారుతి కెరియర్ లో ఫస్ట్ టైం టైర్ 1 హీరోతో చేస్తోన్న సినిమా ఇదే కావడం విశేషం. ప్రభాస్ స్టోరీ సెలక్షన్స్ ఈ మధ్యకాలంలో కాస్తా విభిన్నంగా ఉంటున్నాయి. అందుకే 'ది రాజాసాబ్' చిత్రంలో కూడా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసే ఆసక్తికరమైన ఎలిమెంట్ ఏదో ఒకటి ఉండొచ్చని అనుకుంటున్నారు. 2025 ఏప్రిల్ 10న ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకి తీసుకొని రాబోతున్నారు. మరి ఈ మూవీ ఎలాంటి సంచలనాలు క్రియేట్ చేస్తుందనేది వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM